ప్రజాశక్తి

సోమవారం 16 అక్టోబర్ 2023 8 పేజీలు ఎన్‌టిఆర్ కృష్ణా







దసరా ఉత్సవాలు ప్రారంభం





దుర్గగుడిలో గవర్నర్ దంపతులు

- తొలిరోజు బాలాత్రిపుర సుందరీదేవిగా దర్శనం
- అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్, మంత్రులు
- ఇంద్రకీలాద్రికి పోటెత్తిన యాత్రికులు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలాత్రిపుర సుందరీదేవిగా దుర్గమ్మ యాత్రికులకు దర్శనమిచ్చారు. ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో యాత్రికులు తరలివచ్చారు. క్యూలైన్లన్నీ యాత్రికులతో నిండిపోయాయి. దుర్గమ్మను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, మంత్రులు ఆర్‌కె రోజా, కొట్టు సత్యనారాయణ, పి.విశ్వరూప్ దర్శించుకున్నారు.

... వార్తలు 4వ పేజీలో



క్యూలైన్లలో యాత్రికుల రద్దీ



వెంపటి చినసత్యం విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి రోజా

సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలి : రోజా

కూచిపూడిలో ఘనంగా వెంపటి చినసత్యం జయంతి వేడుకలు

వార్త మెయిన్‌లో

బిజెపిని ఓడించేందుకు ప్రజలు కలిసి రావాలి



సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు

5లో ▲







ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి...

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి ప్రధాన రహదారి విస్తరణ, మండలంలోని సమస్యలపై మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకటకృష్ణ ప్రసాద్‌కు ఆదివారం వినతిపత్రం ఇచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అయినా తరువాత ఇప్పటివరకు పాలకవర్గం లేక అభివృద్ధి నోచుకోలేదన్నారు. వెంటనే పాలకవర్గం ఏర్పడేలా మీ వంతు కృషి చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. కొండపల్లిలో పెండింగ్ వున్న ఐటిఐ కాలేజీ నిర్మాణం వెంటనే మొదలు పెట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటి నుండో పెండింగ్‌లో వున్న కొండపల్లి బస్‌స్టాండ్ నిర్మాణం, ఇబ్రహీంపట్నంలో ఉన్న ఆర్టీసీ డిపో అభివృద్ధి చేయాలనీ కోరినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం అభివృద్ధి పరిచి పర్యాటకంగా అభివృద్ధి పరచాలని కోరారు. కొండపల్లి లో పురాతనంగా వున్న రైల్వే స్టేషను ను అభివృద్ధి పరచాలని కోరారు. చిలుకూరు గ్రామంలో వున్న ఏనుగు గడ్డ వాగు పై వున్న వంతెనను విస్తరించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, చిలుకూరు సర్పంచ్ గౌండిసురేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని స్మార్ట్ అకాడమీలో ఆదివారం అబ్దుల్ కలాం జయంతి, వరల్డ్ స్టూడెంట్స్ డేను ఘనంగా నిర్వహించారు. అకాడమీ నిర్వాహకులు రహమత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టూడెంట్స్ కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ, వారి వారి తల్లిదండ్రులను సత్కరించుకొని, మోరల్ వ్యాల్యూస్ విత్ సైన్స్ యాక్టివిటీ అంటూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యూలాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆదివారం అబ్దుల్ కలాం జయంతి నిర్వహించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ నుండి 25వ తేదీ దసరా సెలవుల వరకు పట్టణ గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని ఆలేటి ప్రభ తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించినట్లు ఆమె తెలిపారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జగ్గయ్యపేట లైన్స్ క్లబ్ చైర్మన్ మోహన్ బాబు విద్యార్థులకు ఉపయోగపడే 20 పుస్తకాలు గ్రంథాలయానకు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ రాజశేఖర ప్రసాద్, లైన్స్ క్లబ్ సభ్యులు, లైన్స్ క్లబ్ కార్యదర్శి కాశిం సైదా, కృష్ణ మూర్తి, నారాయణరెడ్డి, ఎస్ వి సత్యనారాయణ, హనుమంతరావు, అమర్నాథ్, వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

వెండి దేవాలయంలో నవరాత్రులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని అద్దాల బజారులో గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేకువజామునుంచే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా కలశస్థాపన కార్యక్రమాన్ని అమ్మవారి ట్రస్ట్ సభ్యులచే అర్చకులు నిర్వహించారు. నవరాత్రుల్లో తొలి రోజైన ఆదివారం మహాలక్ష్మి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. **నందిగామ :** పట్టణం 16వ వార్డు దుర్గా నగర్‌లో ఆదివారం నాడు దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మహిళ నేతలు, టిడిపి శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు..

చేతులకు సంకెళ్లతో నిరసన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రెడ్డిగూడెం దళితవాడలో మహిళలు చేతులకు సంకెళ్ల వేసుకొని నిరసన తెలియజేశారు. **కంచికచర్ల :** కంచికచర్లలో న్యాయానికి సంకెళ్ళ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు పట్టణ టిడిపి అధ్యక్షులు వేమ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా రత్నం తాడవనేని లక్ష్మీనారాయణ అన్నదాత రామకృష్ణ గుత్తా తదితరులు పాల్గొన్నారు.

విటిపియస్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిమాండ్


హాజరైన ఎన్‌టిటిపిఎస్ సభ్యులు సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు విటిపియస్ రీజనల్ 5వ మహాసభ ఇబ్రహీంపట్నం విటిపియస్ స్టోర్ ఎదురుగా ఉన్న ఎస్ఆర్‌టి సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించారు. విటిపియస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సభకు సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం ఒప్పంద కార్మికులు 1800 మందిని ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా తక్షణమే పర్మినెంట్ చేయాలని, 450 ఫీస్ రేటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు హాజరైన సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను పనిలో నైపుణ్యం, విద్య అర్హతను బట్టి అన్ స్కిల్డ్‌ను సెమీ స్కిల్డ్, సెమీ స్కిల్డ్‌ను స్కిల్డ్, స్కిల్డ్‌ను హై స్కిల్డ్‌గా గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. లోకేషన్స్ పని ప్రదేశాల్లో బయోమెట్రిక్స్ మిషన్ ఏర్పాటు చేయాలని, 10 సంవత్సరాలు దాటిన కాంట్రాక్టు కార్మికులకు ఇంక్రిమెంట్లు, ఇన్సెంటివ్, జెపిఎలుగా అవకాశం ఇవ్వాలని కోరారు. మహిళలు పనిచేస్తున్న లోకేషన్స్‌లో మహిళ ఎడి ఎఇలను నియమించాలని, 5 ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని కోరారు. విటిపిఎస్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ కె.వాసుదేవన్, జాయింట్ సెక్రటరీ రాజు, నాయకులు కొండలరావు, బాబ్జి కామేశ్వరరావు పాల్గొన్నారు. ఈ మహాసభలో 13 తీర్మానాలను అమోదించారు.

25 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, అధ్యక్షులుగా వేముల నాగరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా సింహాద్రి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ రెహమతుల్లా, వైస్ ప్రెసిడెంట్‌గా సోమా పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా నూతక్కి మధు కిరణ్, కోశాధికారిగా కుంచం బాలస్వామి, జాయింట్ సెక్రటరీగా వల్లభనేని సతీష్, జాయింట్ సెక్రటరీగా పర్సా నాగ రాజేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా కాలియప్ప, జాయింట్ సెక్రటరీ గా దేవరాజ్, కమిటీ సభ్యులుగా ఐలా సత్యనారాయణ, పిట్ట సూర్యారావు, బి.రవీంద్ర, ఎస్.రామకృష్ణ, వి.పెరుమాళ్ తోటకూర అప్పారావు, షేక్ సులేమాన్ పచ్చిపాల గంగాధర్, ఓ నరసింహారావు, వెంకటేశ్వరరావు, బాలకృష్ణమ్మ, వెంకాయమ్మ, శాంత కుమారి ఎన్నికయ్యారు.


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నాగార్జున పాఠశాలలో జనవిజ్ఞానవేదిక (జెవివి) ప్రతి రెండో నెల మూడో ఆదివారం నిర్వహిస్తున్న వైద్య శిబిరం షుగర్, బిపి రోగులతో కిటకిటలాడింది. వైద్యులు వల్లభనేని రవీంద్ర, మధుకీర్తి, లక్ష్మణ రావు షుగర్, బిపి రోగులను పరీక్షించి రెండు నెలలకు సరిపడా మందులు రిఫర్ చేయగా జెవివి వాలంటీర్లు వాటిని పంపిణీ చేశారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, ఖమ్మం జిల్లా నుండి సుమారు 1000 మంది రోగులు తెల్లవారు జాము 5 గంటల నుండే శిబిరానికి వచ్చినట్లు జెవివి నాయకులు తెలిపారు. గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరం వివిధ ప్రాంతాల్లో జెవివి, ప్రజా సంఘాలకు ఆదర్శంగా నిలిచిందని జెవివి ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవీంద్ర అన్నారు.

దసరా క్యాంప్

ప్రజాశక్తి - నందిగామ : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నందిగామ శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా స్కూల్ విద్యార్థి విద్యార్థులకు దసరా క్యాంపు కార్యక్రమాలు ఆదివారం జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం వారితో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, శ్రీ విద్యా స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు. 24 వరకు పిల్లల కార్యక్రమములు నిర్వహించనున్నట్లు మస్తాన్ వలీ తెలిపారు.

చెకుముకి గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా నవంబర్ 10న పాఠశాల స్థాయి పరీక్ష జరుగుతుందని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ వి.రవీంద్ర తెలిపారు. ఆదివారం స్థానిక నాగార్జున ఉ న్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో చదివే 8,9,10వ తరగతి విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ తెలిపారు.

సూపర్‌వైజర్ మృతి

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ గుండెపోటుతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకొన్న ఎంపిపి మార్కపూడి గాంధీ, జడ్పిటిసి సభ్యురాలు పూట్ల నాగమణి సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు బొమ్మి రాణి, నాయకులు పాల్గొన్నారు.

మండలంలో పలుచోట్ల ఉత్సవాలు

కంచికచర్ల : దసరా పండుగ పురస్కరించుకుని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి కంచికచర్ల మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆయా దేవాలయాల్లో, పలుచోట్ల ఏర్పాటు చేసిన దుర్గా దేవి విగ్రహాలను బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. భావనా థియేటర్ ఎదురుగా, ఫైర్ స్టేషన్ బజారులో దుర్గాదేవి విగ్రహం వద్ద, వసంత కాలనీ, హనుమాన్ పేట, జుజ్జూరు రోడ్డు, పశువుల ఆసుపత్రి రోడ్డు లో దేవతా విగ్రహాలను ప్రత్యేకం గా అలంకరించారు. మహాలక్ష్మి దేవాలయం, శివసాయి క్షేత్రం, కన్యకాపరమేశ్వరి దేవాలయం లో దుర్గాదేవి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు.

కుళాయి అక్రమ కనెక్షన్లు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో అధికార పార్టీ నాయకుడి అండతో అక్రమ కుళాయి కనెక్షన్లు వేస్తున్నారు. గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు, ఎలాంటి డిపాజిట్ చెల్లించకుండా ఎవరిష్టం వచ్చినట్లు వారు అక్రమంగా రాత్రికి రాత్రే రోడ్డు సైతం పగులగొట్టి అక్రమంగా కుళాయి కనెక్షన్లు వేసుకోవటం వల్ల శివారు ప్రాంతాల్లో నివశించే పేదవారికి తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రామారావు ఆసుపత్రి రోడ్డులో రెండు రోజులు క్రితం కొత్తగా ఏర్పాటు చేయబోయే ఓ వ్యాపార సముదాయానికి అర్ధరాత్రి సమయంలో రోడ్డు పగులగొట్టి అక్రమంగా కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసినట్లు ఆ ప్రాంత వాసులు అంటున్నారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు అండతో కళాయి కనెక్షన్లు వేసుకున్నారని,. అందుకు ఆ నాయకుడు పెద్ద మొత్తంలో ప్రయోజనం పొందాడని పలువురు అంటున్నారు. గ్రామంలో సామాన్యులు కుళాయి కనెక్షన్లు వేసుకోవాలంటే, పంచాయతీ సిబ్బంది సవాలక్ష ఇబ్బందులు పెట్టి, డిపాజిట్ కట్టిన తర్వాత మాత్రమే కనెక్షన్లు ఇస్తారని, అలాంటిది ఓ వ్యాపారి కేంద్రానికి అధికార పార్టీ నాయకులు అండతో అక్రమంగా కుళాయి కనెక్షన్లు వేసుకున్నా గ్రామ పంచాయతీ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడకపోవటం సిబ్బంది పనితీరు పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఇప్పటికే కంచికచర్లలో జనాభాకు సరిపడా శివారు ప్రాంతాలకు త్రాగునీరు అందక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. ఈ అక్రమ కుళాయి కనెక్షన్ల విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి మీర్జావలి ని వివరణ కోరగా, కంచికచర్ల లో రోడ్డు ధ్వంసం చేసి అక్రమం గా కుళాయి కనెక్షన్లు వేసుకున్న విషయం తిని దృష్టికి రాలేదని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.


రాత్రికి రాత్రే ఏర్పాటుచేసిన కుళాయి ఇదే...

తాగునీటి సమస్యపై ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం చందాపురం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని దళితులు ఆదివారం ధర్నా నిర్వహించారు. నందిగామ మండలం చందాపురం గ్రామం ఎస్సీ కాలనీ సెవెంత్‌డే చర్చి ఏరియాలోని ప్రజలు గత రెండు సంవత్సరాల నుండి తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సరఫరా అందించకుండా, పంచాయతీ కార్యదర్శి నీటి పన్నులు, ఇంటి పనులు వసూల్ చేస్తూ ఉన్నారని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కనకపుడి లక్ష్మీకాంతమ్మ , కనకపుడి వెంకయ్య , ఎక్కిరాల కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.


ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న దళిత మహిళలు

మిర్చి పంటలకు సాగునీరివ్వాలి

ప్రజాశక్తి - నందిగామ : కంచెల-వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రైతు సంఘాల ప్రతినిధుల బృందం నందిగామ మండలంలో అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్లపాడు, బెల్లంకొండ వారి పాలెం, చెరువుకొమ్ముపాలెం గ్రామాలలో పర్యటించి రైతులను కలిసి సాగునీటి ఎద్దడి గురించి విచారించటం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటికే మిర్చి రైతులు ఎకరానికి కౌలు తో కలిపి 80 వేల వరకు పెట్టుబడి అయిందని సాగునీటి వసతి లేక మిర్చి చేలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామ, జగ్గయ్యపేట, చందర్లపాడు మండలాల పరిధిలో 17 వేల ఎకరాల సాగునీరు అందించే వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకం నాలుగు సంవత్సరాలుగా పట్టించుకునే నాధుడు లేక మూలన పడిందని అన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ తక్షణం చెర్వు మాదారం ట్యాంకు నుంచి సాగర్ జలాలు విడుదల చేసి మిర్చి పంటలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యర్రా శ్రీనివాసరావు, కర్రి వెంకటేశ్వరరావు, రైతులు మార్కాపూడి స్వామి, మార్కపుడి గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు

కార్మికుల సమస్యలపై పోరాడిన సాంబశివరావు

- సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు



సాంబశివరావు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళిఅర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజలు, కార్మికుల సమస్యలపై ముందుండి పోరాటం చేసిన సాంబశివరావు వంటి నాయకులు నేటి రాజకీయాల్లో మరింత మంది రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. ఆదివారం స్థానిక రాయ నగర్ లోని కళ్యాణ మండపంలో సిపిఎం సీనియర్ నాయకులు పొందూరు సాంబశివరావు సంస్మరణ సభ జరిగింది. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ అధ్యక్షత వహించారు. నరసింహారావు మాట్లాడుతూ సాంబ శివరావు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. స్నేహశీలి, అందరినీ పలకరించే వారన్నారు. మనుషుల్లో మంచి వాళ్ళు వుంటారనీ అలాంటి వారిలో పొందూరి ఒకరన్నారు. గన్నవరం ఆర్టీసీ డిపో మూత పడినప్పుడు జరిగిన పోరాటం ఆయన పాల్గొన్నారని తెలిపారు. పొలాలు కౌలుకు చేసిన రైతులు ఇచ్చినంత కౌలు సొమ్ము పొందూరు తీసుకునేవారని గుర్తు చేసారు. కులాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సంపద కొద్ది మందికే పరిమితం అవుతుందన్నారు. పేదరికం పెరుగుతోం దన్నారు. ప్రజల పక్షన పోరాటం చేసే వాళ్ళ అవసరం పెరుగుతోందన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ.. ఆర్టీసీలో కార్మికుల సమస్యలపై పోరాటం చేసిన వారిలో సాంబశివరావు ముందుండే వారిని తెలిపారు. కార్మికుల ఉన్నంతకాలం ఆయన గుర్తు ఉంటారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ గన్నవరం ఆర్టీసీ డిపోలో ఎస్ డబ్ల్యు ఎఫ్ అభివద్ధికి కషి చేసారన్నారు. మంచి స్నేహ సంబందాలు కలిగి ఉన్నారన్నారు. సొసైటీ లో పనిచేసారనీ ప్రజా ఉద్యమం లో ముందు వుండే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకులు సుందరయ్య, ముర హరి, యుటిఎఫ్ నాయకులు కర్రా వర ప్రసాద్, సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, సీని యర్ జర్నలిస్ట్ పద్మ పాల్గొన్నారు. తొలుత సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

పలువురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిధిలోని శేరికల్వపూడి గ్రామంలో పలువురి కుటుంబ సభ్యు లను గుడివాడ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి రావి వెంకటేశ్వరావు ఆదివారం పరా మర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న గోగులమూడి శ్రీనివాసరావుని పరామర్శించి వారికి లిపదివేలలి లిరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అలాగే ఇటీవల మరణించిన గోగులమూడి జోజి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. యలమంచిలి పవన్ కళ్యాణ్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ కార్యదర్శి లిఅట్లూరిలి లిశ్రీరామ చంద్రలి లిప్రసాదులి అడుసుమిల్లి రామ్మోహన్ రావు, చలసాని శ్రీధర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో బాధ్యతగా ఉండాలి : మంత్రి

ప్రజాశక్తి-గూడూరు : ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ, కష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా అధికారును ఆదేశించారు. ఆదివారం గూడూరు మండలంలో సుమ కన్వెన్షన్ హాల్లో పెడన నియోజకవర్గ పరిధిలోని కత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, గూడూరు మండలాలతో పాటు పెడన పట్టణానికి సంబంధించి పలు సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. పెడన శాసనసభ్యులు, రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కే రోజా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో లేకుండా, సరిగా కార్యాలయానికి రాకపోయినా, వివిధ పనులను పెండింగ్ లో పెట్టి, కాంట్రాక్టర్ మా మాట వినడం లేదని తప్పుకోవడం లేదా ప్రజల ఇబ్బందులు, స్థానిక సమస్యలను నిర్లక్ష్యం చేసే ధోరణి తక్షణమే మార్చుకోవాలన్నారు. రాష్ట్ర గహ నిర్మాణ శాఖ



మాట్లాడుతున్న మంత్రి రోజా

మంత్రి మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతానికి సమీపంలో ఉన్న కత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరమణ, డిఆర్‌డిఏ ఏడి పి ఎస్ ఆర్ ప్రసాద్, హౌసింగ్ పీడీ జి.వి సూర్యనారాయణ, ట్రాన్స కో ఎస్ ఈ మురళీమోహన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డిఈవో తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : దసరా పండుగ పురస్కరిం చుకుని ఉయ్యూరు, పరిసర గ్రామాలలో ఆదివారం శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. శ్రీజగదంబా సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో శరన్నవారాత్రి ఉత్సవాలను ఆలయ పాలక ౕమండలి అధ్యక్షుడు చిందా వీరవెంకట కుటుంబరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనతరం సామూహిక కుంకుమార్చన, పూజల్లో మహిళలు పాల్గొన్నా రు. కాపుల రామాలయం సెంటర్లో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో పూజలు చేశారు. గండిగుంట దత్తాశ్రమంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. చినఓగిరాల, ముదునూరు, సాయిపురం, కాటూరు, బోళ్లపాడులో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు.

శైవక్షేత్రంలో బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలంలోని నడకుదురు కష్ణానది తీరంలోని ప్రాచీన శైవక్షేత్రం బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ పథ్వీశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అమ్మవారికి మూల అలంకరణ బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించి పూజలు చేశారు. వేద పండితులు కంఠంరాజు సాయిబాబు శివాచార్య ఆలయంలో పంచామత అభిషేకాలు, రుద్రాభిషేకం, భక్తులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

తిరుపతమ్మ ఆలయంలో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

ప్రజాశక్తి-గన్నవరం : పాత గన్నవరంలోని తిరు పతమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి మహో త్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. పెద్దలు కాసన్నేని బాబురావు, బేబీ సరోజిని దంపతులు కలశ స్థాపన చేశారు. ఉభయ దాతలుగా జాస్తి నాగేశ్వరరావు, అనంతలక్ష్మి దంపతులు, జాస్తి ఫణి శేఖర్, శ్రీవాణి దంపతులు, నర్రా గిరిధర్ సౌభాగ్య లక్ష్మి దంప తులు, మద్దినేని కోటేశ్వరరావు..లక్ష్మీస్వరి దంపతులు, ఉప్పలపాటి విష్ణువర్ధన్ రావు దుర్గాభవాని దంపతులు పాల్గొన్నారు. కాసన్నేని నాని స్వరాజ్య ధనలక్ష్మి దంపతులిచే అన్న సమారాధన చేసారు. ప్రారంభంలో గోపూజతో కార్యక్రమం ప్రారంభమైందనీ నిర్వాహకులు జాస్తి శ్రీధర్ తెలిపారు.

ఆకట్టుకుంటున్న అమ్మవారి అలంకారాలు

ప్రజాశక్తి-గుడివాడ : విజయదశమిని పురస్క రించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు పట్టణంలోని పలు దేవస్థానాలల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా అమ్మవారిని అందంగా అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం, రాత్రివేళలో అమ్మవారి దేవాల యాలు భక్తులతో కళకళలాడుతున్నాయి.

స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము నందు జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలల్లో భాగంగా ఆదివారం అమ్మవారు బాలత్రిపురసుందరీదేవి అవతా రంలో దర్శినమిచ్చారు. దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరిరాంబాబు, కార్యనిర్వహణాధికారి షణ్యగం నటరాజన్, కమిటీ సభ్యుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారు బాల త్రిపురసుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానము నందు శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములలో భాగంగా ఆదివారం శ్రీబాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, షణ్యగం నటరాజన్, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే గుడివాడలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోతవాలల్లో భాగంగా శ్రీరాజ్యలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటి చైర్మన్ దుడ్డు చిన్నా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** గురవమ్మ అమ్మవార్ల దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం భక్తులకు కన్నుల పండుగ గా వైభవంగా ప్రారంభమయ్యాయి. మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక గ్రామంలో కొలువు తీరిన గురవమ్మ అమ్మ దేవస్థానంలో శరన్నవ రాత్రి మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ నడకుదిటి గోవిందరావు ఆధ్వర్యంలో మొదటి రోజైన ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. పలువురు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ గురవమ్మ అమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

పెదయాదరలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండల పరిధి పెదయాదర గ్రామంలో దసరాశరన్నవరాత్రి పురస్కరించుకొని ఏర్పాటుచేసిన శక్తి స్వరూపిణి జగ జ్జనని అమ్మవారివిగ్రహానికి ముళ్ళపూడి సుబ్బారావు,నీరజ దంపతులచే మొదటిరోజు పూజ కార్యక్రమం గావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ మాట్లాడుతూ దసరాకు బందర్ లో ప్రత్యేక స్థానం ఉందని కలకత్తా తర్వాత కాళీమాత రూపాన్ని ఒకవైపు మరోవైపు ఆంజనేయస్వామి రూపంతో ఉన్న శక్తి పటాలను ఏర్పాటు చేసి పటాల ఊరేగింపును నిర్వహించడం బందరుకు మాత్రమే ప్రత్యేకత అని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి,జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన పార్టీజిల్లా నాయకులు జన్ను నాగరాజు, పాల్గొన్నారు.



బందరులో పూజలో పాల్గొన్న బండి రామకృష్ణ



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు అర్హత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : గ్రామీణప్రాంతాల్లోని విద్యార్థులు సరైన తర్ఫీదునిస్తే రాష్ట్రస్థాయి పోటీలకు కూడా అర్హత సాధిస్తారని టైగర్ పవర్ క్లబ్ విద్యార్థులు నిరూపించారని జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు అన్నారు. బాపులపాడు మండలానికి చెందిన టైగర్ పవర్ క్లబ్ విద్యార్థులు అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనందుకు వారిని ఆదివారం అభినందించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విజయ వాడలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్14 విభాగంలో మణికంఠ, శ్రావణి, రాజరాజేశ్వరి,అండర్17 విభాగం లో జె.మణికంఠ, స్వర్ణకుమారిలు ప్రతిభ కనబరచి ఈనెల 28నుండి అనంతపురంలో జరిగే రాష స్థాయి పోటీలకు అర్హతసాధించినట్లు కోచ్ వర్రే అంజిబాబు వివరించారు. అర్హతసాధించిన విద్యార్థులను స్థానిక నాయకులు. క్రీడాకారులు, అభినందించారు.



గౌరిశకంరస్వామి దేవస్థానం ఉత్సవ కమిటి సభ్యులు

బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలోని గౌరీశంకరపురంలో వేంచేసి యున్న శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పంచకర్ల వెంకట్, ఇతర కమిటీ సభ్యులు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులను భక్తులు, పట్టణ ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి నాయకలు పాలేటి చంటి, మెరుగుమాల కాళీ, దేవస్థాన ఈఓ షణ్ముగ నటరాజన్ పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజమే రోటరీ క్లబ్ లక్ష్యం

ప్రజాశక్తి-గన్నవరం : ఆరోగ్య సమాజ స్థాపనే రోటరీక్లబ్ లక్ష్యమని రోటరీ 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) అన్నారు. పోలియో నిర్మూలనకు రూ.17 లక్షల డాలర్లు రోటరీ క్లబ్ అందజేసిందని తెలిపారు. వారం రోజులుగా రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో జరుగుతున్న యువజన వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. స్థానిక రోటరీ ఆడిటోరియంలో జరిగిన సభకు అధ్యక్షులు జాస్తి విజయభూషణ్ కుమార్ (బుజ్జి) అధ్యక్షత వహించగా జ్యోతి ప్రజ్వలన చేసి రోటరీ క్లబ్ గవర్నర్ రావూరి సుబ్బారావు మాట్లాడుతూ సమాజాభివద్ధిలో రోటరీ క్లబ్ కీలకపాత్ర పోషిస్తుం దన్నారు. క్లబ్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కార్యదర్శి నర్రా సీతారామారావు వివరించారు. పుణ్య చారిటీస్ సహకారంతో యువజన వారోత్సవాల్లో గెలుపొందిన 160 మంది విజేతలకు బహుమతులు, ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ పార్క్ లో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్ కు 5ఫ్యాన్లు, దావాజీగూడెం బీసీ బాలికల వసతి గహంలోని 100 మంది విద్యార్థులకు చాపలు, చిన అవుటపల్లి పంచాయితీకి మార్చురీ బాక్సును అందజేశారు. హీల్ ప్యారడైజ్ కు రూ.లక్ష విరాళాన్ని కూడా ఇచ్చారు. పాల్ హారీస్ ఫెలోషిప్ స్వీకరించిన 12మందిని గవర్నర్ రోటరీయన్లు దుశ్శాలువాలతో సత్కరించారు. హీల్ పారడైజ్ సీఈవో కూరపాటి అజయ్ కుమార్, రోటరీయన్లు చింతపల్లి సీతారామారావు, గన్నె వెంకట్రావు, నెక్కలపూడి ఈశ్వరరావు, గూడపాటి తులసీమోహన్, పొట్లూరి బసవరావు, కాసన్నేని బాబూరావు, కె.జగదీశ్వరరావు, న్యూ జనరేషన్ డైరెక్టర్ జీవి రవిబాబు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలో విద్యార్థులు

గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు

విజయవాడ : గవర్నర్ పేట, బందర్ రోడ్, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర గ్రంథాలయ శాఖ ఉత్తర్వుల ప్రకారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను ఆదివారం తిప్పరమల్లి జమల పూర్ణమ్మ గారు ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు సిహెచ్.వి.పార్థసారథి స్కూల్ అసిస్టెంట్, జడ్‌పిహెచ్ స్కూల్ కానూరు (తెలుగు) మాస్టర్ చే చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా కథ చదవటం, 9 గంటలకు కథలు చెప్పించటం, 10 గంటలకు భగవద్గీత తరగతి, 11 గంటలకు నత్య తరగతి జరిగింది. ఈ సందర్భంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం గారి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది జే. శంకర్ పాల్గొన్నారు.

విజయవాడ : చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణ పురంలో ఆదివారం దసరా సెలవుల సందర్భంగా ఉ.8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నీతి కథలు చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్షలు నిర్వహించడమైనది. బి.సావిత్రి రిటైర్డ్ లెక్చరర్ భగవత్ గీత శ్లోకాలలో శిక్షణ ఇచ్చారు. ఆర్.శ్రీనివాస్‌లు రిటైర్డ్ సాఫ్టువేర్ ఉద్యోగి స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇచ్చారు. బి.వినోద్ కుమార్ విద్యావేత్త జి.కెలో శిక్షణ ఇచ్చారు. డాక్టర్ కె.కనకదుర్గాదేవి రిటైర్డ్ టీచర్ మోరల్ వాల్యూస్‌లో శిక్షణ ఇచ్చారు. ఆర్.ఉషా సమయం - దాని ప్రాముఖ్యత గురించి తెలియచేశారు. షణ్ముక్ చిత్రలేఖనం బేసిక్స్‌లో శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సజనాత్మకతను పెంచేది పుస్తక పఠనం అన్నారు. తదుపరి 'గ్రంథాలయాలు ఉపయోగాలు' అను అంశము పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.16న 'నీకు నచ్చిన - చిత్రం " అనే అంశంపై "చిత్రలేఖనం" పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కె.కె.ప్రణీత, వాలంటీర్స్, విద్యార్థులు, పాఠకులు, పాల్గొన్నారు.

నేటి నుండి రిటైల్ లోన్ ఫెస్ట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 16, 17 తేదీలలో ఐడీబీఐ బ్యాంక్ శాఖల్లో రిటైల్ లోన్ ఫెస్ట్‌ను నిర్వహించనున్నట్లు బ్యాంకు డిఎండి సురేష్ తెలిపారు. నగరంలోని బ్యాంకు శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. బ్యాంక్ అంటే స్నేహితుడిలాగా అనే బ్యాంక్ బ్రాండ్ సిద్ధాంతాన్ని మరింత విస్తరింపచేస్తూ, లోన్ ఫెస్ట్ బ్యాంక్ శాఖల్లో ప్రారంభిస్తున్నామని తెలిపారు. హౌసింగ్‌లోన్, ఆటోలోన్, ఎడ్యుకేషన్ లోన్, ప్రాపర్టీపై లోన్, పర్సనల్ లోన్, సెక్యూరిటీలపై లోన్ వంటి అనేక రకాల రిటైల్ లోన్‌లలో ప్రత్యేక ఆఫర్లను అందించనున్నట్లు తెలిపారు. ఈపండుగల వేడుకల సమయంలో జీవనశైలి నిర్ణయాలకు అనుగుణంగా ఉండేందుకు ఈ లోన్ ఫెస్ట్‌ను రూపొందించినట్లు తెలిపారు. వివరాలకు దగ్గరలోని బ్యాంకు శాఖ నందు సంప్రదించాలని కోరారు.

క్వీన్స్ కలెక్షన్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా ఉత్పత్తి అయిన తనైరా ది క్వీన్స్ కలెక్షన్స్‌ను విడుదల చేసినట్లు షోరూమ్ ఇన్‌ఛార్జి కె.ఎస్.రావు తెలిపారు. ఈదీపావళి వేళ మెరుపలను జోడిస్తూ అన్ని రకాలైన వస్త్రాలపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో సంప్రదించాలని కోరారు. స్వచ్ఛమైన సిల్క్స్, యొక్క విభిన్నమ కస్లస్టర్‌లలో చేతితో తయారుచేసిన అద్భుతమైన డిజైనర్ చీరలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పండుగల సమయంలో ఆఫర్లతో పాటు ఎన్నెన్నో రకాలైన వెరైటీలు కూడా ఉంటాయని తెలిపారు.

చంద్రబాబుపై కక్ష సాధింపును సహించం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబు ఆరోగ్యం విషయంలో రాజకీయ కక్ష సాధిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో వెంకన్న మాట్లాడుతూ వ్యవస్థలను మేనేజ్ చేసి గత 36 రోజులుగా చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు. జైలు అధికారులు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

వైభవోపేతంగా దసరా ఉత్సవాలు ప్రారంభం



మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ, పక్కన ఇఒ, చైర్మన్ తదితరులు



మహామండపం ఏడవ అంతస్తుకు తాళం పగులకొడుతున్న కర్నాటి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో మొదటిరోజు ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ కనకదుర్గమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా, రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యేలు వెంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, బిజెపి నగర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ, పలువురు జడ్జిలు, టిడిపి నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు, విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి దసరా మహోత్సవాలు ఆదివారం మొదటి రోజు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. స్వపనాభిషేకం అనంతరం గవర్నర్ దంపతులు మొదటి పూజ అనంతరం ఉదయం 9 గంటల నుండి దర్శనం కల్పించారు. దీంతో వినాయకుని గుడి వద్ద నుండి ఏర్పాటు చేసిన మూడు క్యూ లైన్లు యాత్రికులతో కిటకిటలాడాయి. మొత్తం మీద సుమారు 80 వేల నుంచి 90 వేల మంది యాత్రికులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. చిన్నపిల్లలకు స్వచ్ఛంద సంస్థలు పాలు పంపిణీ చేశాయి. వృద్ధులు. వికలాంగులకోసం వీల్ చైర్స్ ఏర్పాటుచేశారు. వీటిల్లో పోలీసు శాఖతో పాటు రెడ్ క్రాస్ వంటి వివిధ సంస్థలు వారికి సేవలు అందిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షిస్తున్నారు. రూ. 500లు కొనుగోలు చేసి అమ్మవారి దర్శనం కోసం క్యూ లైనులో వేచివున్న వారు గగ్గోలు పెడుతున్నారు. ఎక్కువ రేటు టిక్కెట్టు కొని దర్శనానికి వస్తే నాలుగైదు గంటలు పడుతోందని వాపోవటం విశేషం. ఇంత సమయం ఎందుకు పడుతోందని అడుగుదామంటే చెప్పే నాథుడు లేరని వాపోతున్నారు. రూ.300లు, రూ.100లలో క్యూ లైన్లులో ఉన్న భక్తులు క్యూ లైను త్వరగా కదులుతోందని, మరి రూ.500ల క్యూలైనులో ఎందుకు ఇంత సమయం పడుతోందని అంటున్నారు. విఐపిలు, వీవీఐపిలతో ఎక్కువమంది పక్క నుండి దర్శనాలు చేయించటంతో తాము ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం తొలి రోజున అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల ప్రారంభ సందర్భంగా కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు మాధవి దంపతులచే కలశ స్థాపన, అమ్మవారికి సారె సమర్పణ, ముత్తైదువులకు పసుపు కుంకుమ అందజేయడం జరిగింది. అమ్మవారిని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి దర్శించుకుని పూజలు చేశారు. దసరా సందర్భంగా తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు, ముఖ్యంగా మహిళలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లును చేసినట్లు చెప్పారు. దేవస్థానం పాలక మండలి సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గసభ్యులు మజ్జి ఈశ్వరరావు, పణుకు రమ, తమ్మిన సూర్యకుమారి, బెవర సాయి సుధాకర్, పోతిన వెంకట ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అవతారంలో దుర్గమ్మను దర్శించుకునేందుకు ఆదివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో కొంతమంది మహామండపం మెట్ల మార్గం ద్వారా ఏడవ అంతస్తులోకి చేరుకున్నారు. అక్కడ తాళాలు వేసి వుండటంతో చాలా మంది వెనుదిరిగి కిందకు చేరుకున్నారు. అయితే చాలామెట్లు ఎక్కి ఏడవ అంతస్తులోకి చేరుకున్న ఓ వృద్ధురాలు అక్కడ తాళాలు వేసి వుండటంతో సొమ్మసిల్లి పడిపోయింది. దీంతో వద్దురాలు సొమ్మసిల్లి పడిపోయి అవస్థలు పడుతున్న విషయం తెలుసుకున్న దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు తక్షణమే స్పందించి గేటు తాళాలు అందుబాటులో లేకపోవడంతో తాళాలు పగలగొట్టి సదరు వద్ధురాలిని బయటికి తెచ్చి కొండపై గల ఓ ప్రథమ చికిత్సా కేంద్రానికి తానే స్వయంగా తీసుకువచ్చారు. భక్తుల అవస్థలు తెలుసుకొని తక్షణమే స్పందించిన చైర్మన్‌ను పలువురు భక్తులు అభినందించారు.

బస్సుల వివరాలపై ప్రచారం లేక అవస్థలు

భవానీపురం : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు-2023 ప్రారంభం మొదటి రోజు ఆదివారం దుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు దేవాలయ బస్సుల కోసం పడరాని పాట్లు పడ్డారు. దేవాలయ బస్సులు ఎక్కడ ఏర్పాటు చేశారు, ఎక్కడికి వెళ్ళాలో తెలియక యాత్రికులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాల నేపథ్యంలో పున్నమి ఘాట్ పున్నమి హోటల్ బయట పార్కింగ్ ప్రాంతంలో దేవాలయ బస్సులు సిద్ధం చేస్తారు. ఇది చాలా కాలంగా జరుగుతున్న పరిస్థితి. అయితే అధికారులు ఈ సంవత్సరం దసరా ఉత్సవాలకు భవానీ ఘాట్‌లో బస్సులను సిద్ధం చేశారు. ఇది తెలియని ప్రజలు, యాత్రికులు పున్నమి ఘాట్ వద్ద వేచి వుండటం గమనార్హం. అధికారుల అనాలోచిత నిర్ణయమో తెలియదు కానీ ఈ సంవత్సరం భవానీఘాట్ వద్ద దేవాలయానికి చెందిన రెండు బస్సులతో పాటు ఉభయ దాతలు, రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి ఆరు ఏసి టెంపోలు ఏర్పాటు చేశారు. అయితే ప్రతి ఏడాది పున్నమి వద్ద నుంచి ఉండే దేవాలయ బస్సులు అక్కడ లేకపోగా అక్కడ దేవాలయ అధికారులు ఏర్పాటుచేసిన సమాచార కేంద్రం టెంట్ ఖాళీగా దర్శనమిస్తోంది. అక్కడకు వచ్చిన వారికి సమాచారం ఇచ్చే నాథుడు ఎవ్వరూ లేరు. అలాంటప్పుడు అక్కడ సమాచార కేంద్రం ఎందుకు ఏర్పాటు చేశారని పలువురు యాత్రికులు వాపోతున్నారు. **ఎడ్యుకేషన్ :** నగరంలోని ఎం.జె.నాయుడు హాస్పటల్స్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు హాస్పటల్ చైర్మన్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎం.జె.నాయుడు తెలిపారు. దసరా ఉత్సవాలు తొమ్మిదిరోజుల పాటు ఉచితంగా వైద్య సేవలను వివిధ ప్రాంతాల నుండి వచ్చే వారికి అందించనున్నట్లు తెలిపారు. **విజయవాడ :** దసరా ఉత్సవాలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా నగరపాలక సంస్థ చేపట్టిన చర్యలు, వారు చేస్తున్న కార్యక్రమాల వివరాలపై కమిషనర్ మాట్లాడారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేస్తున్న యాత్రికుల సదుపాయం కోసం పలు రూపాల్లో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ తరపున 27 ప్రదేశాలలో తాగు నీటిని ఏర్పాటు చేశారన్నారు. క్యూలైన్, ఘాట్ అలాగే కొండపైన వరకు కూడా వివిధ ప్రదేశాలలో జనసాంద్రత ఎక్కువ ఉన్న చోట్లు ఈ వాటర్ ప్యాకెట్స్ లొకేషన్స్ ఉన్నాయన్నారు. 120 మరుగుదొడ్లు ఏర్పాటు చేశారన్నారు. దసరా బంధుబొస్తు కోసం వచ్చిన పోలీసు సిబ్బందికి 50 మరుగుదొడ్లను ఏర్పాటు చేశారన్నారు. ఎస్టేట్ విభాగం నుండి వివిధ ప్రదేశాల్లో ఆరు క్లాక్ రూమ్స్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈ క్లాక్ రూమ్స్‌లో ఉచితంగా పెట్టుకోవచ్చని అన్నారు. రథం సెంటర్ దగ్గర, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మెయిన్ ఆఫీస్ బిల్డింగ్ ఎదురుగా, సీతమ్మ పాదాల దగ్గర, భవానిపురంలో, రాజీవ్ గాంధీ పార్క్ ఎదురుగా భక్తులు ఉచితంగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని అన్నారు. 1500 మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు 24 గంటలు షిఫ్టులు వారీగా పని చేస్తున్నారన్నారు. వీఐపీల దర్శనం కోసం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ తరపున ఏడు కార్లను కేటాయించామన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద నిర్విరామంగా షిఫ్టువారీగా పనిచేస్తున్నారన్నారు.

నేడు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ

దసరా ఉత్సవాలు రెండవరోజు 16వ తేదీ సోమవారం దుర్గమ్మ శ్రీ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనుండి. అయితే ఉత్సవాల ప్రారంభం మొదటి రోజు ఆదివారం ఉదయం 9 గంటల నుండి దర్శనం కల్పించారు. కానీ సోమవారం నుండి తెల్లవారుజాము 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ దుర్గమ్మ దర్శనం చేసుకోవచ్చు.



వైద్యశిబిరంలో ఎంజె నాయుడు ఆస్పత్రి వైద్య సిబ్బంది



పున్నమిఘాట్ వద్ద ఎవరూ లేని సమాచార కేంద్రం

తిరుపతమ్మ ఆలయంలో ఉత్సవాలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాలు ఆదివారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ప్రధాన ఆలయ ఆలివేటి మండ పంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై అమ్మవారిని వుంచి కలశస్థాపన చేసి లాంఛ నంగా పూజలు నిర్వహించారు. తూర్పు బజార్ శ్రీ దుర్గా మల్లేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు.



పెనుగంచిప్రోలులో...



వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న విఎంసి ఉద్యోగులు

బిజెపిని ఓడించేందుకు ప్రజలు కలిసి రావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు



మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-గన్నవరం : మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్న మోడీని, బిజెపిని ప్రజలు ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి యాత్ర అదివారం గన్నవరం మండలంలోకి ప్రవేశించింది. రాజీవ్ కాలనీ, దావాజీ గూడెం, పామర్తినగర్, అల్లాపురం, బూతి మిల్లిపాడు, బుద్ధవరం, కేసరపల్లి, అజ్జంపూడి, వెంకట నరసింహ పురం, పురుషోత్తపట్నం కొండపావు లూరు, ముస్తాబాద, సూరంపల్లి, చనుపల్లివారిగూడెం గ్రామాల్లో ఆద్యంతం ఉత్సాహంగా కొనసాగింది. ఆయా గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో పార్టీ నాయకులు నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నరసింహారావు మాట్లాడుతూ బిజెపి గెలిపిస్తే విదేశాల్లో మూలుగుతున్న నల్లధనం తీసుకొచ్చి ప్రతి కుటుంబం ఖాతాలో రూ. 15లక్షలు జమచేస్తానని, ధరలు నియంత్రిస్తానని, యువతకు ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, మాయ మాటలు చెప్పి రెండో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు మరిన్ని ఇబ్బందుల పాలవుతు న్నారని ఆందోళన వెలిబుచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, టీవీ లక్ష్మణస్వామి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి మూడు నల్లచట్టాలను తీసుకొచ్చారని, విద్యుత్ చార్జీల పెంపు తదితర ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలోని వైసీపి, టిడిపిలు తమ సంపూర్ణ మద్దుతు తెలిపి, ఇక్కడకి వచ్చి ఏమీ ఎరగనట్లు మాట్లడుతున్న ఆయా పార్టీలను ప్రజలు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించాలన్నారు. అంతేకాక రాష్ట్రం విడిపోయక పోలవరం కట్టిఇస్తామని చెప్పిన కేంద్రం ఆదిశగా తీసుకున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని, ప్రత్యేక హెరీదా విషయం ఊసే లేదని, ఇలా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన వారికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈనేపద్యంలో నవంబరు 7వ తేదీన విజయవాడలో సిపిఎం ఆద్వర్యంలో లక్షలాది మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల నాయకులు పిల్లి మహేష్, బడుగు మరియాదాసు తదితర నాయకులు ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో బుధవారం సర్పంచ్ బడుగు బాలమ్మ, సిపిఎం నాయకులు మల్లంపల్లి జయమ్మ, బ్రహ్మచారి, సర్దార్, కళ్ళం కోటయ్య, కళ్ళం రాంబాబు, బెజవాడ తాతబ్బాయి, ఏసుదాసు, రమేష్, సోమిశెట్టి శీను, మాబు, పెయింటర్ వెంకటేశ్వరరావు, గండికోట దశరథ రామయ్య, అవుటపల్లి సాంబయ్య, మరియమ్మ ప్రజానాట్యమండలి కళాకారులు కొండలు, ప్రభుదాసు, నాగలక్ష్మి లు పాటల ద్వారా ప్రజలను అలరించారు.

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని,ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వారి ఆదేశానుసారం 7 కేటగిరీలకునేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి ప్రకటనలో తెలిపారు. ఫిజియోథెరపిస్టు రెండు పోస్టులు , స్టాఫ్ నర్స్ 24పోస్టు మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ 8 పోస్టులు, మెడికల్ ఆఫీసర్ పోస్టులు 10, ఎల్ జి ఎస్ నాలుగు పోస్టులు సపోర్టింగ్ స్టాఫ్ మూడు పోస్టులు, సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ మొత్తం 52,ఖాళీల కు సంబంధించిన భర్తీ చేయుటకు నోటిఫికేషన్ మరియు దరఖాస్తు ఫారంను కృష్ణా డాట్ ఎన్ఐసి డాట్ ఇన్ లో పొందుపరచడం జరిగిందన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మచిలీపట్నం నందు ఈ నెల 16 నుండి 20వ తేదీ సాయంకాలం ఐదు గంటలు లోపు అందజేయాలని సూచించారు.

పుస్తక పఠనం

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు దసరా సెలవులు వినియోగించుకుని లైబ్రరీలో పుస్తకపఠనం చేయడం ద్వారా నైతిక విలువలు పెరుగుతాయని అగ్నిపర్రు గ్రంథాలయ శాఖ అధికారి బొబ్బ లావణ్య అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండలంలోని అగ్నిపర్రు, మేడూరు గ్రంథాలయ శాఖలో పమిడిముక్కల, గురజాడ, కపిలేశ్వరపురం విద్యార్థులచే పుస్తకపటనం జరిపించారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ శ్రీనివాసరావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఈవీఎంల మొదటి విడత తనిఖీ

- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఏర్పాట్లు ఆదివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ పి. జాషువా తనిఖీ చేశారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలు తూ చ తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనఖీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలని, తనిఖీ చేసిన ఈవీఎంలకు సంబంధించి ఎప్పటికప్పుడు తనకి అధికారుల, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సంతకాలు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, తనిఖీ ప్రక్రియలో పాల్గొనే అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. డిఆర్వో పి వెంకటరమణ, ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు మరియు డిపిఓ నాగేశ్వర నాయక్, బందర్ డిఎస్పి మాధవరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కొండలమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు





ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామాలలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకార రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేకాల అనంతరం గుడివాడ వైయస్సార్సీపి అధికార ప్రతినిధి దుక్కిపాటి శశిభూషణ్ చే కలశ స్థాపన జరిగింది. లక్ష్మీ గణపతి సహిత నవగ్రహ పావనము శ్రీ మూలమంత్ర భావనములు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం భజన కార్యక్రమాలు, సాయంత్రం సాయంకాల అర్చన ఉంజల్ సేవ, హారతులు, మంత్రపుష్ప ములు, చతుర్వేద స్వస్తి నిర్వహించారు. రాత్రి శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నత్య లయం, రాజమండ్రి వారిచే కూచిపూడి నత్యం ప్రదర్శన, మాధురి ఆర్కెస్ట్రా విజయవాడ వారిచే భక్తి గీత వారి భక్తి సంగీత విభావారి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, మండలి సభ్యులు పామర్తి వెంకటస్వామి, బాడిగ లీల సౌజన్య, వల్లూరు వెంకటరావు, నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు.

శ్రీసాయిశ్రీనివాస హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు సాధించిన విద్యార్థులు

ఉంగుటూరు : రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం యూత్ సర్వీసెస్ 2023 వారు నిర్వహించిన కల్చరల్, స్పోర్ట్స్ అకాడమిక్ అంశాలలో పెదఅవుటపల్లిలోని శ్రీ సాయిశ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకున్నారు. డ్రాయింగ్, ఫ్యాన్సీడ్రస్, ఫోక్‌డాన్స్,గ్రూప్ డాన్స్, 15 వందల మీటర్ల పరుగుపందెలో, 800, 400 మీటర్ల పరుగుపందెలో మొదటిస్థానం సాధించారని ప్రిన్సిపాల్ కె.జి.ఎస్.సాయిబాబా తెలిపారు. అలాగే మోనో యాక్టింగ్, షాట్‌పుట్, వందమీటర్లు, 200 మీటర్ల పరుగు పందెలో రెండవ స్థానం సాధించారన్నారు. అలాగే మ్యూజికల్ చైర్, క్విజ్, డిస్క్ త్రో పోటీల్లో మూడవ స్థానం సాధించారన్నారు. విజయం సాధించిన విద్యార్థులను, పి.ఈ.టి గాంధీని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

అవనిగడ్డను అభివృద్ధి చేస్తాం : జనసేన

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డ టిక్కెట్ జనసేన పార్టీదేనని, అవనిగడ్డ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కూడా జనసేన పార్టీ వైపు చూస్తున్నారని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవనిగడ్డలో టిడిపి- జనసేన ఉమ్మడిగా పోటీ చేసి విజయకేతనం ఎగర వేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, సాలెం పాలెం ఎంపీటీసీ సభ్యులు లంకె భాస్కరరావు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామానికి చెందిన పాలెపు సూర్యచంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా విషయం తెలుసుకున్న శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ. 7,000 రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం ఆయన సూర్యచంద్ర ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం సూర్య చంద్రకు నగదు అందజేశారు. పాలెపు వెంకటేశ్వ రరావు, పాస్టర్ విలియం కేరి, రే మాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కవికాలమ్

ఇప్పుడు కొత్తగా నాలో చొరబడ్డవాడెవ్వడు ?

అరవయ్యో వడిలో..
వానప్రస్తపు చావడిలో...
సడి లేకుండా కూర్చున్న నా పచ్చనిమది ఒడిలో
బడి పిల్లాడిలా
ఇప్పుడు కొత్తగా వచ్చికూర్చున్న వాడెవ్వడు ?!

ఇంతకు ముందు ఎన్నడూ
నాలో కనబడలేదే వాడు..!
నెమ్మదిగా చొరబడి
నియంతలా చెలరేగి పోతున్నాడే!

సదాలోచన పంటలు సమద్ధిగా
పండించుకున్న చోట
దురాలోచనల ముళ్ల కంచెలను
పొదలు పొదలుగా మొలిపిస్తున్నాడే !..

సుగంధాలను చల్లుకున్న చోట
దుర్గంధపు దుమ్మును దుర్మార్గంగా దులిపేస్తున్నాడే !

ఇంతటి వాడు అంతయి
నన్నే అదుపులోకి తీసుకుంటున్నాడే !
ఆసాంతం వశపరచుకుంటున్నాడే !

అయ్యో! చిత్రం!
మునుపెన్నడూ లేని స్వార్థం
నాలో పాదం మోపేలా ఉందే ..!

ఆచూకేలేని అవకాశవాదం
ఆకాశమంతగా వ్యాపించేలా ఉందే !

ఆవంతైనా లేని అనుమాన పిశాచి
నాలోనూ ఊపిరి పోసుకుంటున్నట్టుందే !

తల వంచుకుని నా పని చేసుకుపోయే నన్ను
ఏ పనీ చేయనివ్వక
ఎదుటి వారిలో తప్పులు ఎంచేలా చేస్తున్నాడే !

చెప్పుకోవడానికే కానరాని చెడు తలపులు
చెప్పుకు తీరేలా నాలో స్థిరపడేలా వున్నాయే!

చూడబోతే..వాడు
గుడి లాంటి నా మనసును
అంగడి చేసేలా ఉన్నాడే..

లాభంలేదు..ఇప్పటికైనా వాణ్ణి
మెడ బట్టి బయటకు గెంటాల్సిందే !
నేను చచ్చేలోపు వాడు చావును చూడాల్సిందే !
నేను నేనులా ఉండాల్సిందే!
గుడి పవిత్రతను కాపాడాల్సిందే !

(వృద్ధాప్యంలో మనుషుల్లో కొత్తగా చొరబడే అవలక్షణాలను నిరసిస్తూ..)

- 'వసుధ' 9490832787



షిరిడి సాయి సేవా ట్రస్టు వార్షికోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్టు 20వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిబిఎం గ్రూప్ డైరెక్టర్ బి.వి.ఎస్.కె. రత్నం , ప్రముఖ పారిశ్రామికవేత్త పయనీర్ గ్రూప్ అధినేత చుక్కపల్లి రమేష్, భవానీ టెక్స్‌టైల్స్ అధినేత గిరిధర్ అశ్వని, రేమండ్స్ అధినేత టి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధ ఆశ్రమం, టైలరింగ్, కంప్యూటర్ కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు చేస్నున్న సేవలకు సహకారం అందిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్టు ఫౌండర్ అధ్యక్షులు వై.అనురాధ, ట్రెజరర్ కె.వసంత దేవి పలువురు ట్రస్టు సభ్యులు, న గర ప్రముఖులు పాల్గొన్నారు.

లక్ష మందికి వైద్య సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా జిల్లాలో లక్ష మందికి పైగా ప్రజలు వైద్య సేవలు పొందారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణలో భాగంగా జగనన్న ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో 168, పట్టణ ప్రాంతాల్లో 19 నిర్వహించామని, 1,00,410 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారని పేర్కొన్నారు. జిల్లాలో గత సెప్టెంబర్ నెల 30వ తేదీ నుండి ఈ నెల 13వ తేదీ వరకు నిర్వహించిన 187 వైద్య శిబిరాల్లో 48,645 మంది పురుషులు, 51,835 మంది మహిళలు వైద్య సేవలు పొంది 95,794 మంది ఉచిత మందులు కిట్స్ పొందారని తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో 111 మంది ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య సేవలందించారని తెలిపారు.

సాఫ్ట్ టెన్నిస్ జాతీయ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజిఎంసి) స్టేడియంలో బాలబాలికల 18వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆదివారం ప్రారంభించారు. టోర్నీ ప్రారంభానికి గుర్తుగా సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, గుజరాత్ ఎమ్మెల్యే మహేష్ కస్వాలా విష్ణుతో మ్యాచ్ ఆడారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ చాంపియన్‌షిప్‌లో 23 రాష్ట్ర జట్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో భారత మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అనూషను ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, మహేష్ కస్వాల ఘనంగా సన్మానించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి.దిలీప్‌కుమార్ అతిథులు విష్ణు, కస్వాలను క్రీడాకారులందరికీ పరిచయం చేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ టోర్నీ ఐజిఎంసి స్టేడియం ఆవరణలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతోంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కస్వాలా ఏపీ ప్రణాళికా సంఘం చైర్ పర్సన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి విజయ్ సోలంకి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్‌జీ వేగ్డా, సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు మక్వానా, ఎన్టీఆర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) చీఫ్ కోచ్ ఎస్ఏ అజీజ్ పాల్గొన్నారు.



ఫెస్టివల్ సేల్‌కు అనూహ్య స్పందన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ పేరుతో అమెజాన్ నిర్వహించిన ఫెస్టివల్ సేల్‌కు అనూహ్య స్పందన లభించిందని సంస్థ అధ్యక్షులు మనీష్ తివారి తెలిపారు. నగరంలోని అమెజాన్ స్టోర్ నందు ఆయన మాట్లాడుతూ 48 గంటల షాపింగ్‌లో 9.5 కోట్ల మంది వినియోగదారులు అమెజాన్‌లో వ్యాపార లావాదేవీలను నిర్వహించారని తెలిపారు. ఇది పండుగ సీజన్‌లో అత్యుత్తమ ప్రారంభమని, తెలిపారు. రానున్న కాలంలో ఇంకా పెద్ద ఎత్తున ఆఫర్లను ప్రకటించనున్నట్లు తెలిపారు.

పంచాయతీల పటిష్టతకు చర్యలు

- 'స్వమిత్వ' ద్వారా స్థిరాస్తుల సమగ్ర సర్వే
- డిపిఒ శాయినాథ్ జయచంద్ర





ప్రజాశక్తి-విజయవాడ

గ్రామ పంచాయతీల అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) తిరువీధు సాయినాథ్ జయచంద్ర (గాంధీ) పేర్కొన్నారు. ప్రజలకు సదుపాయాలు, ఆస్తుల పరిరక్షణకు పంచాయతీల్లో 'స్వమిత్వ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన 'ప్రజాశక్తి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: 'స్వమిత్వ' కార్యక్రమం ఎలా జరుగుతుంది?

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా ఈ కార్యక్రమం విస్తృతంగా జరుగుతుంది. పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ, ప్రభుత్వేతర (ప్రయివేటు) ఆస్తులతో పాటు ప్రజల ఆస్తుల సమగ్ర సర్వే జరుగుతుంది. ఆబాది సర్వే ప్రకారం గ్రామాల్లో ఉన్న గృహాలు, గేదెల చావిళ్ల (పాకలు), ప్రభుత్వ/ప్రయివేటు స్థలాలు రోడ్లు, చెరువులు తదితర ఆస్తుల బౌండరీలను టెక్నాలజీని ఉపయోగించి సర్వే చేయడం జరుగుతుంది. సర్వే పూర్తి అయిన వెంటనే నివేదికను తయారు చేసి, సంబంధిత ఆస్తులకు ప్రాపర్టీ కార్డ్స్ మంజూరు చేస్తారు. విలేజ్ ప్రాపర్టీ సర్వే అనంతరం వివరాలతో కూడిన ఆస్తుల మొత్తాన్ని వెబ్‌సైట్‌లో ఉంచడం జరుగుతుంది.

ప్రశ్న: స్వమిత్వ ఎన్ని మండలాల్లో జరుగుతుంది?

జిల్లాలోని 288 పంచాయతీల్లోని 15 పంచాయతీల్లో ఈ కార్యక్రమం పూర్తి అయింది. వీరులపాడు, చందర్లపాడు తదితర మండలాల్లోని పలు గ్రామాలతో పాటు గంపలగూడెం, తిరువూరు, ఎ కొండూరు, కంచికచర్ల, విసన్నపేట, జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేటలో తదితర గ్రామాల్లో "స్వమిత్వ" కార్యక్రమం జరుగుతుంది.

ప్రశ్న: గ్రామీణ హౌస్ ట్యాక్స్ వసూలు ఎలా జరుగుతుంది?

ఈ హౌస్ టాక్స్ అనేది ఒక కొత్త ప్రక్రియ. గతంలో ఎన్నడూ లేదు. క్యాస్‌లెస్ ట్రాన్సాక్షన్.డబ్బు రహితంగా ఈ టాక్స్ కలెక్షన్ చేయాల్సి ఉంటుంది. ప్రాపర్టీ టాక్స్ మొత్తం ఫోన్‌పే, గూగుల్‌పే, యుపిఎపి ద్వారా కలెక్షన్ చేయవచ్చు. గ్రామాల్లో ఈ ఆగస్టు 1 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది.కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్‌లు, సెక్రటరీలు, పంచాయతీ అధికారులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

ప్రశ్న: పారిశుధ్యం మెరుగుదలకు గ్రామాల్లో తీసుకుంటున్న చర్యలేమిటి?

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి. పంచాయతీ సిబ్బంది, ఉద్యోగులు, అధికారులు అందరూ దీనిపై దృష్టి సారించాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ గైడ్‌లెన్స్ అనుసరించి ఎన్‌టిఆర్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా పరిటాల పంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఇజిఎస్ కార్మికులు పని చేస్తున్నారు. జూపూడిలో కూడా స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి. ముఖ్యంగా ఎస్సీ వాడల్లో పేరుకుపోతున్న చెత్తా చెదారం, వ్యర్థాలను పూర్తిగా తొలగించే దానిపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది.

ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

వచ్చే నెల 15న విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. కృష్ణలంక 21వ డివిజన్ సిపిఎం జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో ప్రజలపై వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున భారాలు మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రోజు రోజుకు పెంచుతూ పేదలపై మోయలేని భారాలు వేస్తుందని దుయ్యబట్టారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు రూ.450 ఉన్న వంట గ్యాస్ ధరను రూ.1150కు పెంచేసి లక్షల కోట్లు దోచేసి, ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు, ఆ తరువాత పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు చేస్తున్న ఆందోళనలతో రూ.200 తగ్గించడం శోచనీయమన్నారు. వంటగ్యాస్‌ను రూ.400కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లలు తాగే పాలపై కూడా జిఎస్‌టి విధించి భారీ మొత్తంలో కేంద్రం సొమ్ము చేసుకుందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిజెపి తెచ్చిన అన్ని చట్టాలకు వైసిపి, టిడిపిలు పోటీలు పడి మద్దతు పలికాయని అన్నారు. ఈ సమావేశంలో తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు పి కృష్ణ, నాయకులు కోరాడ రమణ, తాడి రమణ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



న్యూరాలజీ వైద్య సేవలపై చర్చ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వైద్య రంగానికి విశిష్ఠ సేవలందిస్తోన్న కామినేని హాస్పిటల్ న్యూరాలజీలో తాజా పురోగతులపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సిఎంఇ)ని విజయవాడ కామినేని హాస్పిటల్‌లోని ఆడిటోరియంలో నిర్వహించింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులు న్యూరాలజీ రంగంలో తాజా పురోగతులపై సెషన్ల వారీగా చర్చించారు. ఈ అంశంపై వైద్య నిపుణులు కొన్ని కీలక ప్రసంగాలు చేశారు. న్యూరాలజీ రంగాల్లో నిష్ణాతులైన డాక్టర్ నవీన్ కుమార్, సీఓఓ, హెచ్‌ఓడీ, డిపార్ట్మెంట్ ఆఫ్ న్యూరాలజీ కామినేని హాస్పిటల్స్, విజయవాడ, డా. పెంచల సుధీర్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, డా. వనపాల కష్ణవేణి, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, డా. ఎస్లావత్ అరుణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలోని కామినేని హాస్పిటల్స్ సీఈవో నవీన్ మాట్లాడుతూ 'న్యూరాలజీలో తాజా పురోగతులపై నిర్వహించిన సీఎంఈ కార్యక్రమం విజయవంతమైంది. రాబోయే రోజుల్లో వైద్య నిపుణులు తమ రంగంలో వస్తున్న తాజా పురోగతులను తెలుసుకోవడానికి, ఈ కార్యక్రమాలు గొప్ప అవకాశాలుగా చెప్పవచ్చు' అని అన్నారు.

గుండెజబ్బులకు అత్యాధునిక వైద్య సేవలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ : గుండె జబ్బుల వైద్యంలో శస్త్ర చికిత్సలకు బదులుగా ఇన్వేజివ్ వైద్య చికిత్సలో గణనీయమైన పురోగతి కనిపిస్తుందని ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అన్నారు. నగరంలోని ఆస్టర్ రమేష్ హాస్పటల్స్‌లో 'స్ట్రక్చరల్ కార్డియాక్ ఇంటర్వెన్షన్స్ కాంక్లేవ్ – 2023 ' నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ మానవుల్లో వచ్చే రుగ్మతల నివారణా చికిత్సల్లో రోజు రోజుకూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని ఇందులో భాగంగానే గుండె జబ్బుల చికిత్సలో కూడా ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు.



రమేష్ హాస్పటల్స్ చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి ప్రకాష్, డాక్టర్ వాసుదేవ్ చిన్నపిల్లలు, పెద్ద వారిలో వచ్చే గుండె రంధ్రాల వ్యాధులైన ఎఎస్‌డి, ఎస్.డి.పీ.డీ ఏ వంటి వ్యాధులకు క్యాథ్‌ల్యాబ్‌లో డివైజ్ క్లోజర్ చికిత్సల ద్వారా ఎటువంటి కోత లేకుండా ఇంటర్వెన్షన్ వైద్య విధానంలో నిర్వహించే అధునాతన వైద్య విధానాలను లైవ్‌లో చూపిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎన్.రాజా రమేష్, డాక్టర్ హరిత, ప్రముఖ గుండె ఎలక్ట్రోఫిజియాలజిస్టు డాక్టర్ చంద్రమౌళి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దాసరి వెంకటేశ్వరరావు, పద్మావతి చిన్న పిల్లల గుండె వైద్యశాల సంచాలకులు డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ డాక్టర్ ఎస్.కేశవరావు పాల్గొన్నారు.

నేడు స్పందన రద్దు

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడలో ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్ని శాఖలకు చెందిన అధికారులకు విధులు కేటాయించినందున ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు.

సంకెళ్లతో టిడిపి నాయకుల నిరసన



గుడివాడలో...

ప్రజాశక్తి-గుడివాడ : న్యాయానికి సంకెళ్ళు వేసిన జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా న్యాయానికి సంకెళ్ళు నిరసన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వెనిగండ్ల రాము కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించారు. మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యార్లగడ్డ రవి, గూడపాటి వెంకటేశ్వరరావు, అందుగుల యేసు పాదం, తుమ్మలపల్లి సర్పంచ్ సింగాల రాధాకష్ణ, శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు, తమిశ మాజీ సర్పంచ్ తోట వెంకటేశ్వర రావు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, గడ్డం ప్రకాష్ దాస్, మిక్కిలినేని రమేష్, తూర్పు కష్ణ డెల్టా మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, మోజేష్, వూకోటి శివాజీ, లింగం చిట్టిబాబు పాల్గొన్నారు. అలాగే ఆదివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద సంకెళ్ళతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, నాయకులు యార్లగడ్డ సుధరాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం లోని హనుమన్ జంక్షన్ కూడలి వద్ద చేతులకు నల్ల రిబ్బను కట్టుకొని టీడీపీ నేతలు నిరసన తెలియజేసారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి, బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, కల్యాణి, జిల్లా అధికార ప్రతినిధి వడిళ్లి లక్ష్మీ, టౌన్ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే వీరవల్లి ఎన్టీఆర్ కూడలిలో గుండపనేని ఉమా వరప్రసాద్, మండాది రవీంద్ర, లంక సురేంద్ర మోహన బెనర్జీ, పాల్గొన్నారు. రంగన్నగూడెంలోని గ్రామ సచివాల యం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించి చేతులకు నల్ల రిబ్బన్ల సంకెళ్లతో సర్పంచ్ కసుకుర్తి రంగామణి,రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు అళ్ల గోపాలకష్ణ, ఎంపీటీపీ పుసులూరి లక్ష్మీనా రాయణ, కసుకుర్తి వేణుబాబు టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** తప్పుచేయని మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పకుండా బయటకొస్తారని మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర,మాజీ ఎంపి టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు లు పేర్కొన్నారు.న్యాయానికి సంకెళ్ల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీమంత్రి కొల్లు రవీంద్ర,కొనకళ్ల నారాయణ రావు నివాసాల వద్ద వారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. జనసేన పార్టీ మచిలీపట్నం నియోజవర్గ ఇన్చార్జ్ బండి రామకష్ణ,కొనకల్ల జగన్నాధరావు (బుల్లయ్య) బచ్చుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరులో టీడీపీ శ్రేణులు చేతులకు సంకెళ్లు వేసుకుని న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం నిర్వహించారు. పట్టణ, మండలపార్టీ ఆధ్వర్యం లో స్థానిక వార్డులు, ఇళ్లవద్ద టీడీపీ శ్రేణులు చేతులకు తాళ్లు, నల్ల రిబ్బన్లు కట్టుకుని న్యాయానికి ఇంకెన్నాళ్లు ఈ సంకెళ్లు అన్న నినాదాలతో హెూరెత్తించారు. ఉయ్యూరు పట్టణంలోని ఐదో వార్డు టిడిపి కౌన్సిలర్ పరిమి సలోమి ,సంతోషి, భాస్కర్ కుమార్, పచ్చిగళ్ళ కోటయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మచ్చలేని చంద్రుడు టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని కొర్నిపాడు గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కార్యదర్శి మసిముక్కు రాంబాబు, దానబోయిన వెంకటనారాయణ పాల్గొన్నారు.**ప్రజాశక్తి మోపిదేవి :** టీడీపీ నాయకులు మోపిదేవి ప్రధాన కూడలిలో నిరసన తెలియజేశారు. అనంతరం మోపిదేవి మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీనిర్వహించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఆముదాలపల్లి గోపాలకష్ణ, తాతారావు, రాజేంద్రప్రసాద్, దామెర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** న్యాయానికి సంకెళ్లు వేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబు అక్రమఅరెస్ట్ కు నిరసనగా కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, పెద్ద ఎత్తున టిడిపి ,జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి గుడ్లవల్లేరు :** మండలంలోని శేరి కల్వపూడి గ్రామంలో 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించిన గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి లిరావిలి లివెంకటేశ్వరరావులి గ్రామస్తులు అందరికీ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి రామ్మోహన్ రావు, చలసాని శ్రీధర్ కాటూరి కిషోర్ కాటూరి గంగాభవాని అట్లూరి శ్రీ రామచంద్ర ప్రసాద్ అట్లూరి స్వరూప్, కాటూరి వరప్రసాద్,కాటూరి జయరాజు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ:** టిడిపి పార్టీ కార్యాలయం నుండి ప్రధాన సెంటర్ వరకు చేతులకు సంకెళ్లు వేసుకొని ర్యాలీ చేస్తూ ప్రధాన సెంటర్లో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ,తదితరులు పాల్గొన్నారు


పమిడిముక్కలలో..


మచిలీపట్నంలో...


పెదపారుపూడిలో...

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



అవనిగడ్డలో మాట్లాడుతున్న ఇంతియాజ్



ఉయ్యూరులో కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను కలలను నేటి యువత సహకారం చేసుకోవాలని మైనార్టీల సంక్షేమ సంఘం డైరెక్టర్, సెర్ఫ్ సీఈవో మహమ్మద్ ఇంతియాజ్ సూచించారు. శనివారం విద్యార్థి వికాస వాహిని ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి వికాస వాహిని అధ్యక్షులు డి కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంతియాజ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిరంతరం విద్యార్థిగా మాత్రమే వ్యవహరించారని, తుది శ్వాస వరకు ఆయన అన్వేషకుడుగా కొనసాగారన్నారు. ఆయన దేశభక్తికి పర్యాయపదం కలాం జీవితమని తెలిపారు. స్వామి వివేకానంద తరువాత అంతటి వ్యక్తి కలాం అని, విద్యార్థులకు ఆదర్శంగా ఆయన జన్మదినం అయిన అక్టోబర్ 15 ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి, ఏ వీరకుమారి, ఎస్ నాగలక్ష్మి, జి ఎన్ బి గోపాల్, డి లెనిన్ బాబు పాల్గొన్నారు.

ఇంతియాజును సత్కరించిన వైసిపి నాయకులు

విద్యార్థి వికాస వాహిని ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన జిల్లా పూర్వపు కలెక్టర్ మహమ్మద్ ఇతిహాజును దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావులు దుశ్శాలువాతో సత్కరించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతిని అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కలాం చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక భరత్ సాయి గ్రాఫిక్స్ కా ర్యాలయంలో నిర్వహించినన అబ్దుల్ కలాం జయంతి వేడుకలో ఆయన చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాష్ట్రపతిగా, మిసైల్ మాన్ గా కలాం సేవలను కొనియాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన భారత అంతరిక్ష పరిశోధన రంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలందించిన గొప్ప శాస్త్రవేత్తని, రాష్ట్రపతిగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. క్లబ్ కార్యదర్శి నల్లాశ్రీనివాస్, ట్రెజరర్ వూరకిషోర్, రావులపల్లి సుధాకర్, దినవహి ప్రసాద్ పాల్గొని నివాళులర్పించారు.

గల్లంతైన మరో బాలుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పరిధిలోని సీతయ్యలంక వద్ద కేఈబీ కెనాల్ లో శనివారం గల్లంతైన ఇరువురి బాలురలో ఆవుల సిద్ధార్థ మతదేహం అప్పుడే దొరకగా మరో బాలుడు వల్లమల భరత్ మృతదేహం ఆదివారం ఉదయం పంచాయతీ పరిధిలోని లంకమ్మ మాన్యం వద్ద పంట కాలవలో లభించింది. శనివారం గజతగాళ్లు స్థానిక యువకులు ఎంత వెతికినా లభించని మతదేహం, ఆదివారం ఆ ప్రాంతంలో చెత్తకు పట్టి ఉండడంతో అది గమనిం చిన ఆ ప్రాంతానికి చెందిన ఓ రైతు పోలీసులకు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రమేష్ బాబు వెంటనే ప్రభుత్వ ఆస్పటల్ దగ్గరకు వెళ్లి బాలుడు మతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

టైఫాయిడ్ వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోడూరు : ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, లైన్స్ క్లబ్ కోడూరు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం టైఫాయిడ్ వ్యాక్సినేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ టైఫాయిడ్ వ్యాక్సినేషన్ క్యాంపులో 220 మంది వ్యాక్సిన్ వేయించుకున్నారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటిక్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మద్ది సుదర్శన్ నాయుడు, లయన్స్ క్లబ్ కోడూరు మండల కమిటీ చైర్మన్ పూతబోయిన సీతారత్న సాయిబాబు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు రైతులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని రైతులకు ఈ నెల 17న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.డి. శ్రీనివాస రావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నంసిరి కళ్యాణమండపం (సిరి వెంకట్ దియేటర్) రాజా గారి సెంటర్ నందు ఉదయం 9 గంటల నుండి ఈ సదస్సు ప్రారంభమవుతుందని, ఇ సదస్సు లో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింది, గొర్రెల, మేకలు మరియు కోళ్ళు పెంపకం గురించి వివరిస్తామన్నారు.కావున జిల్లాలోని రైతులందరూ, గొర్రెలు పెంపకం దారులు, నిరుద్యోగ యువకులు ఈ సదస్సులో పాల్గొనాలన్నారు.

ఇంటింటికి తపాలా సేవలు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలంలోని రాయవరం, కంచా కోడూరు మరియు ఆకుమర్రు గ్రామాలలో ఇంటింటా తపాలా సేవలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మచిలీ పట్నం పోస్టల్ డివిజనల్ సూపర్ండెంట్, కె.ఆదినారాయణ సూచనలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అవనిగడ్డ సబ్ డివిజనల్ పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, తుమ్మలచర్ల నాగరాజు తెలిపారు. ఇంటింటా తపాలా సేవల కార్యక్రమంలో భాగంగా ఈ మూడు గ్రామాల ప్రజలకి తపాల శాఖ అందించే వివిధ సేవలు గురించి వివరించినట్లు తెలిపారు. అసిస్టెంట్ సూపరిండెంట్ మారుతి మధురవాణి, రాయవరం, కంచకొడూరు ఆకుమర్రు, పోలవరం మల్లవోలు, రామన్నపేట తదితర కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

186 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య శిబిరాల ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలందించడం అభినందనీయమని లంక సురేంద్ర మోహన బెనర్జీ కొనియాడారు. వీరవల్లిలో అను హాస్పిటల్స్ మరియు అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం వద్ద ప్రజలు బారులు తీరారు. వైద్యబందం అధ్వర్యంలో 186మందికి గుండెకు సంబంధించిన 2డీ ఎకో. ఈసీజీ వైద్య పరీక్షలు, మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరాన్ని ఉపసర్పంచ్ లంక అజయ్, ఆనంద్, తదితరులు పర్యవేక్షించారు.


రైటప్: ఏర్పాట్లపై సూచనలిస్తున్న కాంతిరానా టాటా

భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ

ప్రజాశక్తి-విజయవాడ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగాటెంపుల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఇతర అధికారులతో కలిసి ఆదివారం స్వయంగా పర్యవేక్షించారు. అమ్మవారి దర్శనం నిమిత్తం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ టెంపుల్ కు వచ్చిన సందర్భంగా అధికారులతో కలిసి సి.పి దగ్గరుండి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. టెంపుల్ క్యూలైన్ లను తనిఖీ చేసి భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంతరాలయం లో విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలిచ్చారు. అమ్మవారి ఉత్సవ మూర్తుల నగర ఊరేగింపు కార్యక్రమంలో సి.పి స్వయంగా పాల్గొన్నారు. అనంతరం వద్ధులకు , దివ్యాంగులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ప్రత్యేకంగా వారికోసం పోలీస్ సేవాదళ్ పేరుతో సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. విశాల్ గున్ని ఏ.ఐ.జి. ఎం.రవీంద్ర బాబు , డి.సి.పి. అజిత వెజెండ్ల , ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు , పోలీస్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్లలో అత్యంత కీలకం 'మత్తు'

నేడు ప్రపంచ మత్తు (ఎనస్తీషియా) దినం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అమెరికాలోని బోస్టన్లోని మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లో 1846 అక్టోబర్ 16వ తేదీన ఓ 20 ఏళ్ల యువకుడికి మెడ వద్ద ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. సాధారణంగా ఆపరేషన్ చేస్తే ఆ రోగి దానిని తట్టుకోలేక పెద్ద రభసే చేస్తాడు. కానీ డాక్టర్ విలియం థామస్ గ్రీన్ మార్టన్.. ఆ రోగితో ఈథర్ వాసన పీల్చించాడు. వెంటనే డాక్టర్ వారెన్ టకటకా ఆపరేషన్ ప్రారంభించాడు. దీంతో ఆపరేషన్ సమయంలో ఆ యువకుడికి ఏ బాధా కలగలేదు. ఏదో మత్తులోకంలో ఉన్నాడు. కొద్దినిమిషాల్లోనే ఆపరేషన్ పూర్తయిపోయింది. డాక్టర్ వారెన్ తన కళ్లను తానే నమ్మలేక.. 'ఇదేమీ కనికట్టు కాదుగదా..!' అన్నాడు. అలా వైద్య రంగంలో ఊపిరిపోసుకుంది ఓ సరికొత్త అధ్యాయం! అంతకు ముందు ఆపరేషన్ అంటే ప్రాణాలు రక్షించేందుకు చేసే ఓ చివరి ప్రయత్నంగా ఉండేది. రోగికి అదో భయంకరమైన అనుభవం. శరీరాన్ని కోసి ఆపరేషన్ చేస్తున్నప్పుడు.. రోగులు బాధతో విలవిల్లాడిపోతుంటే కదలకుండా బలంగా నొక్కిపట్టుకునేవాళ్లు. నొప్పి తట్టుకోలేక కొందరురోగులు ఏడ్చిఏడ్చి స్పృహ తప్పేవారు. కొందరు చనిపోయేవారు కూడా! పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. అంతేగాకుండా రోగి వైపు నుంచి సహకారం ఉండదు కాబట్టి సర్జన్‌కు కూడా ఆపరేషన్ చేయడం చాలా కష్టతరంగా ఉండేది. అయితే 'మత్తు' మందులు ఆవిష్కారం ఈ పరిస్థితి మొత్తాన్ని మార్చేసింది. తొలినాళ్లలో రోగికి నొప్పి తెలియకుండా ఉండేందుకు రకరకాల వేరు మందులు, ఆకు పసర్ల వంటివి ఎన్నో ప్రయత్నించారు. ఆ తర్వాత ఆల్కహాల్, నల్లమందు, ఈథర్, క్లోరోఫాం వంటివి వచ్చాయి.

మత్తు రకరకాలు ! : రోగి ఆరోగ్య స్థితి, చేయాల్సిన ఆపరేషన్ల ఆధారంగా మత్తు డాక్టర్లు ఓ నిర్ధారణకు వస్తారు. ఎటువంటి మత్తు ఇస్తే మంచిదో ముందుగానే రోగితో చర్చిస్తారు. ఇప్పుడు ఆపరేషన్‌ను బట్టి, అవసరాన్ని బట్టి మత్తు రకరకాలుగా ఇచ్చే వెసులుబాటు వచ్చింది.


- డాక్టర్ తారక ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు, మత్తు వైద్యుల సంఘం

1.జనరల్ మత్తు : నరం ఇంజక్షన్లు, వాసన మందుల ద్వారా ఇచ్చే ఈ రకం మత్తు– రోగిని పూర్తిగా మత్తులోకి తీసుకెళుతుంది. రోగికి నొప్పి తెలియదు. అసలు తమ చుట్టూ ఏం జరుగుతోందీ ? తమకు ఏం చేస్తున్నదీ వారికి తెలియదు. సాధారణంగా ఇంజక్షన్తో మత్తులోకి తీసుకువెళ్లి, ఆ తర్వాత ఆపరేషన్ జరిగినంత సేపూ నైట్రస్ ఆక్సైడ్ (లాఫింగ్ గ్యాస్) వంటి వాయువుల సాయంతో మత్తులో ఉంచుతారు. ఈరకం మత్తు ఎలాంటి ఆపరేషన్‌కైనా ఇవ్వొచ్చు. కొందరికి ఇదే అవసరమవుతుంది. అయితే మిగతా రకాలతో పోలిస్తే దీనికయ్యే ఖర్చు కొద్దిగా ఎక్కువ. దీనివల్ల ఇతరత్రా దుష్ప్రభావాలు ఉండొచ్చు. కానీ ఇది చాలా అరుదు.

2.వెన్నుకు ఇచ్చే మత్తు (స్పైనల్) : బొడ్డు దాటి.. కింది భాగానికి ఆపరేషన్ చేయాల్సి వచ్చినప్పుడు ఎవరికైనా ఈరకం మత్తు పనికొస్తుంది. దీనికోసం వీపు కింద భాగంలో, వెన్ను మీద, వెన్నుపాము నాడుల చుట్టూ ఉండే పొరలోకి మందును ఇంజెక్ట్ చేస్తారు. దీంతో అక్కడి నుంచి కిందికి వెళ్లే నాడులన్నీ మొద్దుబారిపోయి.. బొడ్డు కింది భాగంలో ఏ ఆపరేషన్ చేసినా నొప్పి తెలియదు. అయితే రోగి మేల్కొనే ఉంటారు, అన్నీ ఆ రోగికి తెలుస్తూనే ఉంటాయి. దీనికయ్యే ఖర్చు తక్కువ. దీంతో దుష్ప్రభావాలూ చాలా తక్కువ. అత్యవసరంగా సిజేరియన్లు వంటివి చేసేటప్పుడు ఇది బాగా ఉపకరిస్తుంది.

3.ఎపిడ్యూరల్ మత్తు : ఇది కూడా వెన్ను మీద ఇచ్చే ఇంజక్షనే. ఇది ఎక్కువసేపు నొప్పి తెలియకుండా ఉండటానికి ఉపకరిస్తుంది. ఇందుకోసం వెన్ను మీద సన్నటి గొట్టం ద్వారా మందు ఎక్కిస్తూనే ఉంటారు. కాన్పు సమయంలో నొప్పులు తెలియకుండానూ, సిజేరియన్లు చేసేటప్పుడూ ఈరకం మత్తు ఇవ్వటం చాలాకాలంగా అమల్లో ఉంది. మోకాళ్ళు, తుంటి మార్పిడి ఆపరేషన్లలోనూ, రక్తనాళాల ఆపరేషన్లలోనూ ఈరకం మత్తుతో అదనపు ప్రయోజనాలుంటాయి. ఈరకం మత్తు ఇవ్వాలంటే రోగి సహకారం తప్పనిసరి.

4.లోకల్ మత్తు : ఆపరేషన్ చేస్తున్న చోట ఇంజక్షన్ ఇవ్వటం ద్వారా ఆ కాస్త మేర నొప్పి తెలియకుండా చేసే విధానం ఇది. ఇంజక్షన్ ఇచ్చిన ప్రాంతంలోని నాడులు మొద్దుబారిపోయి, ఆపరేషన్ చేసేటప్పుడు నొప్పి తెలియదు. చేతుల మీద, కాళ్ల మీద, శరీరంలోని మరేదైనా ఒక ప్రాంతంలో ఆపరేషన్ చెయ్యాల్సి వస్తే ఇది బాగా ఉపకరిస్తుంది.

మత్తు వైద్యంపై ప్రజలకు అవగాహన అవసరం

అక్టోబర్ 16వ తేదీన వరల్డ్ అనస్తీషియా డే సందర్భంగా ఎనస్తీషియాపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తిషియాలజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.భీమేశ్వరరావు ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, వైద్య కళాశాలల్లోనూ ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు సొసైటీ ఎపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ తెలిపారు. అక్టోబర్ 16న ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ ఎనస్తీషియా డేగా జరుపుకుంటారని ఆయన గుర్తుచేశారు.

బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు

ప్రజాశక్తి - మైలవరం : దేవీ నవరాత్రుల్లో భాగంగా శ్రీ దుర్గా మోటార్స్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కెడిసిసి బ్యాంకు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. 10 సంవత్సరాలుగా దుర్గా మోటార్స్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.